# కల్పసాధన

పూజ్యులు డా॥మారెళ్ళ శ్రీరామకృష్ణగారు విశేషమైన 'కల్పసాధనను అందజేశారు.

## కల్పసాధనను ఎందుకు చేస్తాము?

పురాకృత పాప కర్మలకు తిలాంజలు లిచ్చి జీవితాన్ని తీర్చిదిద్దుకోవడానికి, ఉన్నతాశయములను పెంపొందించు కోవటానికి చేయదగిన తీవ్ర తపశ్చర్య ఇది. నిద్రాణమై వున్న నిజస్వరూపమును దర్శించుటకు ఒక పరమాద్భుత అవకాశంగా దీన్ని చెప్పవచ్చు.

ఈ సాధన కేవలము బీజరూపమే కావచ్చునుగాని దీని ప్రభావము కడు అద్భుతమైనది. పూజ్యగురుదేవులు తమ అంతిమ సమయములో చేసిన పంచకోశసాధనా ఫలితమును పొందటానికి యిది ప్రాథమిక సాధన.

ఇక్కడ ఒక విషయాన్ని గుర్తించాలి. కల్పసాధన వృద్ధులను యువకులుగా మారుస్తుందని భావించవద్దు. రోగనివారణకు చేస్తున్న ప్రక్రియ కూడా కాదు.

అంతరాత్మను అత్యంత శక్తివంతము చేయటానికి భౌతికంగా, మానసికంగా ఆరోగ్యవంతుడై వుంటేనేగాని యీ సాధనకు అర్హులుకారు. పూర్తి ఆరోగ్యవంతులైన సాధకులకి యీ తపశ్చర్య నిర్దేశింపబడినది. ఈ సాధనవలన ప్రయోజనమును పొందదలచినవారు ' ఈ సాధనా శిబిరములో' సభ్యులుగా చేరి నెలరోజుల ప్రత్యేక శిక్షణ పొందవచ్చును. పట్టాలు తప్పిన ప్రజానీకాన్ని దారికి తేవటానికి, కొంతైనా మేలు జరిగే వుద్దేశ్యముతోయీ నెలరోజుల సాధనసత్రము ఏర్పాటు చేయబడింది. ఈ కల్పసాధనకు మూడు సోపానాలు అమర్చబడ్డాయి.

1. దైవీశక్తులతో దగ్గఱ సంబంధము నెలకొల్పుట.

2. అలవాట్లలో, ఆచారాలలో ప్రగతిశీలమైన మార్పులు తీసుకురావటము.

3. సమాజములోకి ఉల్లాసపూరిత వాతావరణాన్ని తీసుకురావటము.

4. ఆలోచనావిధానంలో క్రాంతిని, దైవీశక్తులతో తాదాత్మ్యాన్ని తీసుకురావటానికి యీ సాధనా విధానాన్ని అందిస్తున్నారు.

ఈ సాధనలో మూడు చరణాలుగా సాగుతుంది.

1. రక్షానౌక సాధన. 2. సుదర్శనచక్ర సాధన. 3. బంగారుసోపాన అధిరోహణ.

ఉదయము నిద్ర మెలకువ రాగానే రక్షానౌక సాధన యిలా చేసుకోవాలి.